# కర్కాటక రాశి

**పునర్వసు 4 వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదములు**

ఈ రాశి వారికి గురుడు జులై 13 వరకు 1 వ ఇంట లోహమూర్తి, తదుపరి 2 వ స్థానములో సంచారము, శని ఈ సంవత్సరమంతయు 5 వ స్థానములో లోహమూర్తిగాను, రాహువు జనవరి 29 వరకు 3 ఇంట, కేతువు 9 వ స్థానములో తదుపరి రాహువు 2 వ స్థానములో, కేతువు 8 వ స్థానములో సంచరించును.

ఈ సంవత్సరము అంతయు గురు, శని శుభులు. గురువు జులై తరువాత జన్మస్థానము నుండి రెండవ స్థానము నందు ప్రవేశించుట శుభసూచకము. గురు ప్రభావముచేత సంఘములో కీర్తి ప్రతిష్టలు, గౌరవము అధికమగును. ప్రధమార్ధంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నను తదుపరి సంతోషకరముగా ఉండును. బంధుమిత్రుల సమాగమముతో సంతోషముగా గడుచును. విద్యార్థులు, విద్యావిషయక ఉద్యోగులు తమ తమ విభాగాలలో మంచి కృషి చేత ఉన్నత శిఖరాలను చేరుకుంటారు. ద్వితీయార్ధములో గృహనిర్మానాదులు, నూతన పెట్టుబడులు, నూతన కార్యక్రమములు ప్రారంభించి వృద్ధి గడిస్తారు. అనుకున్న శుభకార్యములు అన్నియు కూడా సకాలములో నెరవేరుస్తారు. మిత్రులతో ప్రారంభించిన వ్యాపార వ్యవహారాలూ లాభిస్తాయి.

కుటుంబకులో చిన్న చిన్న తగాదాలు, మాట పట్టింపులు, చికాకులు కలిగినను మీ మాట నైపుణ్యముచే వాటిని అధిగమిస్తారు. నిరుద్యోగులకు శుభవార్తలు వినే సమయము, మంచి ఉద్యోగ ఆదాయ మార్గములు కనిపించును. కొన్ని సందర్భాలలో ఆకస్మిక ధనవ్యయము కలుగును. కొంత శారీరక అలసట స్వల్ప అనారోగ్య సూచన కలదు. మీకు సంభందము లేని విషయములందు తలదూర్చకుండుట మంచిది. లేదంటే అవి మీ పై తీవ్ర ప్రభావము చూపుతాయి. మీ పనులను వదిలిపెట్టి పక్క వారి పనులలో, వారికి సహాయము చేయుతయందు ఉత్సాహము చూపిస్తారు. విద్య, వైజ్ఞానిక, సామాజిక విషయములందు ప్రవేశము కలవారికి శుభ సమయము, మంచి పేరు ప్రఖ్యాతులు గడిస్తారు. వైద్యుల సలహాలు పాటిస్తూ ఆరోగ్యము పై శ్రద్ధ తీసుకోవడము చాలా అవసరము. అనుకోని ధన వ్యయము దీనివలన కలుగును.

ఈ రాశి వారు ఆంజనేయునికి విశేష పూజలు, స్వామివారి స్తోత్రములు, దండకము పారాయణము చేయుట మంచిది. నిత్యము సూర్యారాధన చేయుట వలన అనారోగ్య సమస్యలు తొలగి ఉత్సాహముగా వుంటారు. ఈ రాశి స్త్రీలు దుర్గా, సుబ్రహ్మణ్య స్వామి ఆరాధనలు చేయుట వలన సంతాన విషయములో అనుకూలముగా వుంటుంది.

www.sakalapoojalu.com